## సరదా కోసం యజమానురాలు బట్టలు ధరించి ఆమె కోల్పోయిందేమిటి?

# ఫలితం




"అమ్మగారికి నేనంటే ఎంత ప్రాణం! ఇంటిని నాకు అప్పగించి ఊరెళ్ళిందంటే— నిజంగా ఉమాదేవిగారికి నేనంటే ఎంత నమ్మకం!

అంతటి మనిషినా నేను మోసం చేయబోయేది?

మోసమా?

అబ్బే ఇందులో పెద్ద మోసమేమీ లేదు!

ఛఛ! ఆలోచిస్తూ కూచుంటే లాభం లేదు!

బాబుగారు కూడా ఊళ్ళో లేరు— ఇదే మంచి తరుణం!

తొందరగా పని పూర్తి చేసుకోవాలి!

అయినా ఇంత చిన్నది చేయటానికే నాకింత భయమేస్తుందే, మనసింత పీకులాటపడుతుంటే— మరి హత్యలూ, దేపులూ దోపిడీలు ఎలా చేస్తారో?

ఆ ఇది పెద్ద ఇదేం కాదు! ఏం ఫర్వాలేదు! చేసేస్తాను నా కోర్కె తీర్చేసుకుంటాను!" ఆలోచించి ఆలోచించి చివరికి తగించేసింది గంగ— ఆ భవంతిలో ఒంటరిగా ఉన్న ఆ ఇంటి పనిమనిషి.

ఉమాదేవిగారి రూమ్‌లోకి వెళ్ళింది.

డ్రస్సింగ్ టేబుల్ ముందు నిలబడి అద్దంలో తనను తాను పరీక్షగా చూసుకుంది. వయసులో ఉన్న శరీరాన్ని వయసైపోయిన బట్టలు భరించలేకపోవటాన్ని ఆమె గుర్తించటంతో ఆ బట్టలు కాస్తా గది మూలలకు పోయాయి.

ఆమె నగ్నంగా మారింది.

తనను తాను అలా అద్దంలో చూసుకోవ



ఒం కొత్తగా, సిగ్గుగా అనిపించి కొంచెం వణికింది.

గీటు పడని అద్దంలాంటి తన బంగారు ఛాయ శరీర భాగాల్ని తనే సున్నితంగా, సుతారంగా తడుముకుంది. అంతలోనే సిగ్గుపడి అద్దం ముందు నుంచీ ఇవతలకు వచ్చేసింది.

బీరువా తెరిచింది. ఎన్నో చీరలు. [illegible]

విచిత్రమైన చీరలు అతి ఖరీదైన చీరలు ప్రతి చీరతోపాటు అదే రంగు, లంగా, జాకెట్, బ్రా ఎంతో నీట్‌గా సర్దబడి ఉన్నాయి.

తనలో తీవ్రమైన వాంఛను రేకెత్తించి, అంతటి సాహసానికి పురికొల్పిన సంపెంగ పువ్వు రంగు పట్టుచీరను ఆత్రంగా తీసి కట్టుకుంది.

తల దువ్వుకోవటం దగ్గర్నుంచీ, పెదాలకు రంగేసుకోవటం వరకూ— అన్ని విధాలా దాదాపుగా ఉమాదేవిలా తయారయింది. ఆవిడలాగే ఠీవీగా నడుస్తూ హాల్లోకి వచ్చింది.

కాలింగ్ బెల్ మోగటంతో ఠీవి పోయి కంగారు ప్రవేశించింది.

ఇంత రాత్రివేళ ఎవరయ్యుంటారబ్బా!

అమ్మగారి మహిళా మండలి స్నేహితురాళ్ళెవరైనానా?

లేకపోతే బాబుగారి స్నేహితులా?

నన్ను... ఇలా చూస్తే? అమ్మో! ఇంకేమన్నా ఉందా!

తొందరగా ఇవన్నీ తీసేసి నా బట్టలు నేను కట్టేసుకోనా?

ఛఛ! నాలుగ్గంటల నుంచీ కష్టపడి తయారయ్యి— కనీసం ఒక గంటైనా కాకముందే తీసెయ్యటమా?

అయినా నా భయమేగానీ— ఈ వేషంలో నన్ను ఎవరూ పని మనిషి గంగ అనుకోరు! ఈ ఇంటి కొత్త చుట్టం అనుకుంటారు!

వచ్చినోళ్ళెవరైనా సరే నేను గంగను కానట్టే నటిస్తా!

"ఇలాంటి గమ్మత్తులు అప్పుడప్పుడు చేస్తూండకపోతే బతుకు మరీ చప్పగా ఉంటుంది. ఏదైతే అదవుతుంది! అంతే!" తనను తాను మరో సాహసానికి సిద్ధం చేసుకుని తలుపు తెరిచింది.

తూలుతూ లోపలికి వచ్చాడు శంకర్రావ్.

"మీ... మీరా!?" ఆశ్చర్యపోయింది.

"నేనే. ఏం అలా అడుగుతున్నావ్?" అన్నాడు నత్తినత్తిగా.

"అదీ... అదీ... మీరూ... క్యాంపూ..." ఆమె మాటలు తడబడుతున్నాయ్.

"వెళ్ళలేదు. రవిగాడికి కొడుకు పుడితే వాడు చిన్న పార్టీ ఇచ్చాడు. ఇవాళేంటి దేవిగారిలో కొత్త అందాలు పొంగుతున్నాయ్?" తూలుతూ ముందుకొచ్చి ఆమెను అందుకోబోయాడు.

ఆమె తప్పించుకొని "బాబుగారూ... నేను... నేను..." అంది.

"బాబుగారు? నా దేవీ! ఉమాదేవీ! నేను నీ పాద సేవకుణ్ణి! నన్ను అలా పిలిచి నిన్ను నువ్వు చిన్నబుచ్చుకోకు!" అంటూ ఆమెను బెడ్ రూమ్‌లోకి లాక్కెళ్ళాడు.

"బాబుగారు, నేను మీ భార్యను కాను! నన్ను వదిలేయండి!" అంది ఏడుపు గొంతుతో.

"ఏంటే, నువ్వు నా భార్యవి కావా? నాకు తెలుసులేవోయ్ నీ సంగతి! నీ మాటకాదని తాగాననేగా నీ కోపం? ఈ ఒక్కసారికీ క్షమించు!" అంటూ ఆమెను సున్నితంగా బెడ్ మీదకు తోసి— తనూ ఆమె మీదకు వాలాడు.

"బాబూ నన్ను క్షమించండి! నేను మీ పనిమనిషిని! గంగని! అమ్మగారి చీర కట్టుకోవాలనీ, ఆమెలా తయారవ్వాలనీ— ఎప్పటి నుంచో నాలో ఉన్న కోరికను ఇవాళ అమ్మగారు ఊరెళ్ళటంతో తీర్చుకున్నాను. నా తప్పును మన్నించి నన్ను వదిలేయండి! పెళ్ళికాని దాన్ని— నా మీద దయ చూపించండి!" భోరున ఏడుస్తూ బతిమిలాడింది.

"వన్స్‌మోర్! నువ్వు భలే నటిస్తావోయ్! ఇంతకీ నేను నీట్‌గా లేననీ, నా దగ్గర చమట కంపు కొడుతుందనేగా— నీ నాటకం? ఎంత తాగున్నా పెళ్ళాన్ని గుర్తుపట్టలేనంత సన్నాసిని కాన్నేను!

పనిపిల్ల— ఆ పిల్ల చాలా మంచిది! అంత నిజాయితీ గల పిల్లని నేనింత వరకూ చూళ్ళేదు. ఆ పిల్ల పెళ్ళి మనమే చేయిద్దాం.

ఇదేంటీ, నేను ఏదేదో మాట్లాడుతున్నా?

కమాన్! ఎంత కాదన్నా ఇప్పుడు నిన్ను వదిలేది లేదు!" అంటూ ఆమెను పూర్తిగా కమ్ముకున్నాడు.

ఆమె చాలా సేపు ఎదురు తిరిగినప్పటికీ, అరిచినప్పటికీ— అతనే గెలిచాడు.

ఆ ఏసీ రూమ్‌లో ఇద్దరికీ చమట పట్టింది.

*



డిజైన్: ఆర్.తారాబాలకృష్ణ(హైదరాబాద్)